# కారుమేఘము

రోహిణి



"రా! భారతీ! అలా జంకుతూ నిల్చుండి పోయావేమిటి? ఈ సోఫాలో కూర్చో. మా అమ్మ గార్ని పిలుస్తాను."

తడబడుతున్న అడుగులతో సోఫా వైపు నడిచింది భారతి.

... ... ... ... ... ...

అక్కడ గుమ్మంతెర తొలగించి లోపలికి చూస్తూ సారథి 'అమ్మా! ఒకసారి యిటు వస్తావా? మన యింటికి అతిథుల్ని తీసుకు వచ్చాను?' అని కేక పెట్టేడు.

'వస్తున్నా బాబూ, కూర్చోమను' లోపల్నుండి జవాబిచ్చి హాలులోనికి వచ్చిన జానకమ్మ సోఫాలో కూర్చున్న భారతిని చూసి ఆశ్చర్యపోయింది.

"యెవరీ అమ్మాయి? ఇంతకు ముందెన్నడూ చూడలేదే? వీడికి ఆడవాళ్ళతో పరిచయం ఉన్నట్లెప్పుడూ చెప్పలేదే?" అనుకుంది.

"భారతీ! ఈమె మా అమ్మగారు."

"నమస్కారమండీ" అంటూ లేచిన భారతిని వారిస్తూ "కూర్చో అమ్మా" అని తనుకూడా ప్రక్కనే కూర్చుంది. సారథి ఎదురు కుర్చీలో కూర్చున్నాడు.

"అమ్మా! భారతి ఈ ఊళ్ళో ఆడవాళ్ళ కాలేజిలో బియ్యే చదువుతోంది. పాట బాగా పాడుతుంది. అదే ఆమెకూ నాకూ పరిచయానికి కారణం. క్రిందటి యూత్ ఫెస్టివల్‌లో మేమంతా కలిసి పాడేము. భారతీ, మా అమ్మకు పాటలంటే యెంతయిష్టమనుకున్నావు? అందుకే నాకుకూడా మా చెల్లాయితోపాటు సంగీతం చెప్పించారు."

"వీడికింకా పసితనం పోలేదు!" అనుకుంటూ కొడుకువేపు చూసి నవ్వుతుంది జానకమ్మ

"మీరు పాటనేర్చుకున్నారు కనుకనే మనం కలుసుకోగలిగేము. ఈ రోజు మీ అమ్మగార్ని కూడా చూడగలిగాను" అంది నవ్వుతూ భారతి. మల్లెలు విరిసినట్లుంది భారతి నవ్వు. సన్నగా పచ్చని శరీరఛాయ, పచ్చని పెదవులు, సోగకన్నులు కొనదేరిన ముక్కు ముఖంలో అమర్చినట్లున్నాయి నల్లని పొడవైన జడ చివర సగం విడిచిపెట్టింది. కన కాంబరం రంగు వాయిలు చీర, అందుకు సరిపోయిన కుట్టుపువ్వుల జాకెట్టు. పెద్ద అలంకరణలమీ లేక పోయినా మెడలో ఒంటిపేట గొలుసు, చేతులకు సన్నని గాజుల జత, ఎంతో అమిరేయి ఆ అమ్మాయికి. చూపులోనే అకట్టుకుంది జానకమ్మ హృదయాన్ని. లోపలికి వెళ్ళి వొక పళ్ళెంలో కొన్ని ఏపిల్ ముక్కలూ, సాల్టు బిస్కట్లూ పెట్టి తెచ్చి భారతి ముందుంచింది.

భారతి సిగ్గుపడింది. "యెందుకండీ యివన్నీ యిప్పుడు?"

"మరేం ఫరవాలేదు. ఎక్కువగా యేంలేవు తీసుకో."

"భారతీ మా అమ్మ చాల గడుసుది సుమా! యివన్నీ నీ కెందుకు పెట్టిందో తెలుసా? లంచం పెట్టి నీ పాట వినాలని."

"చాల్లేరా యింక ఊరుకో. వాడి మాటలకేంలే. తీసుకో అమ్మా."

... ... ... ... ... ... ...

"మీది ఈ ఊరేనా? మీ నాన్నగారి కేంపని?"

"మాదీవూరు కాదండి. నేనిక్కడ హాస్టల్లో ఉంటున్నాను. మా నాన్నగారు విజయవాడలో ఒక పెద్ద ఫ్యాక్టరీలో ఛీఫ్ ఇంజనీరుగా ఉన్నారు. ఆడపిల్లల కాలేజిలో చదివితే అమ్మాయిలకు ఫ్రీడమ్ ఉంటుందని మా నాన్నగారు నన్నిక్కడ చేర్పించారు."

"బెజవాడలో కూడా ఉందిగా లేడీస్ కాలేజి?"

"ఉంది. కాని మా నాన్నగారి కెందుకో ఈ ఊరంటే యిష్టం. అదీ గాక హాస్టల్లో ఉండి పరాయిచోట చదివితే కష్టసుఖాలు తెలుస్తాయని ఆయన నమ్మకం."

"ఏమిటో తెలుసుకునేవాళ్ళెక్కడయినా తెలుసుకుంటారు. భోజనం అదీ బాగుంటుందా? నిన్ను చూస్తేనే తెలుస్తోందిలే యెంత బలంగా ఉంటుందో. ఇంటిపట్టున ఉండి ఆడపిల్ల పెరిగినట్లు హాస్టల్లో ఎలా ఉంటుంది? ఈ చదువులే సగం హరించేస్తాయి."

"వసతి సౌకర్యాలు బాగా నే

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327/1-TG

వుంటాయండీ. భోజనం అంటారా ఉన్నంతలో ఫరవాలేదనే చెప్పాలి. కాని మనయింట్లోలా ఉండాలంటే నాలుగురకాలవాళ్లున్నచోట ఎవరికి యిష్టమువచ్చినట్లు చేయగలరు వాళ్ళుమాత్రం? యేది సరిగా ఉన్నా లేకపోయినా పెరుగుంటుంది. దాన్తోనే తినేస్తాం."

"ఊరగాయలేమయినా కావాలంటే తీసుకునివెళ్ళు, మా యింట్లో నీకు మొహమాటం అక్కరలేదు."

"మా అమ్మ అన్నీ యిచ్చిందండీ. కందిపొడుం, గోంగూరపచ్చడి, ఆవకాయ ఉన్నాయండీ. వారానికొకసారి యెవరిచేతనయినా టిఫినుచేసి పంపుతుందండీ. మరీ విసుగ్గావుంటే నేనే వెళుతూవుంటాను."


"భారతీ. మాటలతో గడిపేస్తున్నావు. పాట మానకూడదుసుమా! అమ్మా ముందామె పాట వినమ్మా."

"నా పాట యేమంత గొప్పగా ఉండదండీ. ఈ సారి వచ్చినప్పుడు పాడ్తాను."

"అదేం కుదరదు. అసలు నీపాట మా అమ్మకు వినిపించడానికే తీసుకుని వచ్చాను. పాడవలసిందే."

నవ్వుతూ వాళ్ళ మాటలు వింటున్న జానకమ్మ "పిళ్ళకింత చనువేర్పడిందా?" అని ఒకపక్కన ఆశ్చర్యపోతూ కొడుకుని చిన్నపుచ్చడం యిష్టంలేక, "చిన్న పాట పాడమ్మా, గొంతు వింటాను" అంది.

ఆమె మాట కాదనలేక కాఫీ రాగంలో "మీ వల్ల గుణదోష




మేమి" అన్న త్యాగరాజస్వామి కీర్తన పాడింది. కాఫీరాగం అంటే జానకమ్మ కపరిమితమైన యిష్టం. ఆ పాటలోని ఆనందం ఆమె నెక్కడో జ్ఞాపకాల వీధిలోనికి తీసుకుపోయింది.

"నేనింక వెళ్ళివస్తానండీ" అన్న భారతి మాటలతో ప్రస్తుతానికి వచ్చిందామె. "మంచిదమ్మా వస్తూవుండు హాస్టలుభోజనం విసుగు కలిగినప్పుడు బెజవాడవరకూ వెళ్ళ వవసరం లేదు. మా యింటికి నిరభ్యంతరంగా వచ్చేయి."

"అలాగేనండీ వస్తాను. నమస్కారం" అని చిరునవ్వుతో తల వంచుకుని వెళుతున్న ఆమెనే చూస్తూ ఉండిపోయింది. సారథి కూడా వెళ్ళి భారతిని సాగనంపి వెనక్కి వచ్చేడు.

"ఇంకా యిక్కడే నిల్చుండి పోయావేమిటమ్మా? రా లోపలకు పోదాం. ఇంతకీ అమ్మాయెలా వుందమ్మా?"

"పిల్లకేంరా? బంగారం బొమ్మలా ఉంది. ఎంతో వందనీయంగా ఉంది."

"కోడల్ని చేసుకోవాలనుందా?" నవ్వుతూ అడుగుతున్న కొడుకుని వింతగా చూసిందామె. కొద్దిరోజుల్లో డాక్టరు కాబోతున్న కొడుకామె కళ్ళలో పసివాడిలాగే కనిపిస్తున్నాడు. ఇన్నిసంగతులు వీడికి తెలుసా అన్నట్లుందామె చూపు. నెమ్మదిగా అంది "పాటసందర్భంలో వివరాలేమీ కనుక్కోలేదు. సావకాశంగా మీ నాన్నగార్ని కనుక్కోమంటాను."

"రేపు ఆదివారం ఆమె వెళ్తోంది. నేనుకూడా వెళ్ళి వివరాలు కనుక్కుని

వస్తాను" కొడుకు ఆత్రంచూసి నవ్విందామె.

"నువ్వడిగితే బాగుండదు. నాన్నగారు కనుక్కుంటారులే."

"స్నేహధర్మంగా కనుక్కుంటూనమ్మా. చివరినిర్ణయం మీకే విడిచి పెడతాలే."

"సరే. వెళ్ళిరా."

* • *

"ఒద్దురా నాయనా! ఈ సంబంధం మనకొద్దు. కారణం నన్నడక్కు. నా కిష్టం లేదంతే" అంటూ విసురుగా లేచి వెళ్తున్న జానకమ్మ వెనకాలే వెళుతూ—

"ఏమిటమ్మా, నువ్వేకదూ పిల్ల బంగారంలా వుందని యెంతో ఆనందించేవు? నీ అన్నకూతురనగానే ఈ విముఖత్వం యెందుకు?" అన్నాడు సారధి దీ:ంగా.

"నా అన్నకూతురు గాబట్టే వద్దంటున్నానురా" విసుక్కుంది.

"అమ్మా యింతవరకూ నీ మాట కెదురాడలేదు. ఇంక ముందుకూడా అలా జరక్కుండా కాపాడే భారం నీదేనమ్మా."

కళ్ళు పెద్దవిచేసుకుని చూసింది కొడుకువైపు.

"అంటే యేమిటిరా నీ వుద్దేశం? నేను కాదన్నా నువ్వా భారతిని చేసుకుంటావు. అంతేనా?" యించుమించు గర్జించినట్లే మాట్లాడింది.


60 యేండ్లకు పైగా

ప్రఖ్యాత ఔషధము

జమ్మివారి లివర్ క్యూర్

బిడ్డల యొక్క లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.

జమ్మి వెంకటరమణయ్యా & సన్స్, మద్రాస్-4.

బ్రాంచీలు:

బెంగళూరు-2; కుంభకోణం;

తిరుచిరాపల్లి-2; హైదరాబాద్-20

JV/17/STE



తల్లి ముఖంలోకి చూడడానికి తబ్బిబ్బుపడ్డాడు సారథి.

అ తర్వాత తేరుకుని ప్రతిమిలాడే ధోరణిలో అన్నాడు.

'నామీద కొంచెం దయచూపించమ్మా. వాళ్ళ నాన్నగారికి కూడా మాట యిచ్చేను. 'మా అమ్మా నాన్నా నా మాట కాదనరు వెనకటి కోపం మనస్సులో పెట్టుకుంటారని మీరు భయపడకండి మామయ్యా' అంటే దూరమయిన చెల్లెలి విధంగా దగ్గర వుతోందని ఎంతో సంబరపడ్డాడు మామయ్య.'

'అబ్బ నీ కెలాచెప్పాలో నాకు తెలియడంలేదురా. అనీ బాగానే వున్నాయి. కాని నువ్వుమాత్రం భారతిని పెళ్ళి చేసుకోడానికి నే నొప్పుకోను ఆం. అంతే' గొంతు బొంగురుపోయింది జానకమ్మకి. కళ్ళు నీటితో నిండిపోయాయి. అవి కొడుకు దృష్టినిపడకుండా కాపాడుకుంది.

'అమ్మా. నువ్వింత పట్టుపడితే బాగులేదమ్మా నువ్వు వునన్నా కాదన్నా ఈ పెళ్ళి జరిగి తీరుతుంది. పెద్దవాళ్ళన్నవాళ్ళు వాళ్ళ గౌరవం నిలబెట్టుకోవాలంటే పిల్లలకికూడా గౌరవం యివ్వాలమ్మా.'

'యేంవిట్రా చాల పెద్దవాడి వయిపోయావు? ఎలా జరుగుతుందో నేనూ చూస్తాను' విసురుగా లోపలికి వెళ్ళబోయింది.

అప్పుడే లోనికి అడుగు పెడుతున్న శ్రీపతిగారు 'యేంవిటి? తల్లీకొడుకు



'ఆచార్లూ భూకంపం ఒచ్చినట్టుందే మళ్ళీ'

'భూకంపం కాదండీ; మీ అత్తగారు రిక్షా దిగి వస్తున్నారు.'

తీవ్రంగా మాట్లాడుకుంటున్నారు? నేనేమయినా తీర్పు చెప్పగలనా?' అని కండువా వంకెన తగిల్చి వాలుకుర్చీలో చేరబడ్డారు.

తండ్రిని చూసేసరికి సారథికి కొంత ధైర్యం వచ్చింది అయనైనా వొప్పుకోకపోతారా అనిపించింది.

'చూడండి. నాన్నా. భారతి తన అన్నకూతురని తెలిసినప్పటి నుండి అమ్మ ఈ పెళ్ళి జరగడానికి వీల్లేదంటోంది.'

'ఏమిటి? భారతి శేఖరం కూతురా? ఇన్నాళ్ళూ చెప్పేవు కాదేం?' తండ్రీ ముఖభావాల నర్థం

చేసుకోవాలనుకున్న సారథి విఫలుడే అయ్యాడు.

"నాకుమాత్రం యేం తెలుసు శేఖరంగారు నాకు స్వయానా మేన మామేననీ? మొన్న భారతితో వాళ్ళింటికి వెడితే మీ పేరు విన్నాక అయనే చెప్పేరు. అనుకోకుండా కలనున్న ఈ బాంధవ్యాని కెంతో సంతోషించేరుకూడాను. మొదట్లో కొంచెం జంకకపోలేదు. మీ కింకా అయన మీద కోపం పోలేదేమోనని. నేనే ధైర్యం చెప్పివచ్చేను అమ్మమాత్రం యిష్టపడటంలేదు" జాలితో కూడిన దృష్టితో తండ్రిని చూసేడు సారథి.

అంతావిన్న శ్రీపతిగారు పెద్ద నిట్టూర్పు విడిచి గంభీరంగా ఉండిపోయారు.

"మీరుకూడా అమ్మ పక్షమేనా? నాన్నా అలా మౌనం వహించారేం?"

"అఁ ? ... అహఁ ! ... యేం లేదు. మీ అమ్మ చెప్పిందే సబబేమో? నేను వేరే చెప్పేదేమీలేదు. మా యిద్దరి అభిప్రాయం ఒకటే". ఇంకా అక్కడేవుంటే ఏం మాట్లాడాలో అర్థం కానట్లు వెంటనే లేచి తువాలు భుజంమీద వేసుకుని పెరట్లోకి వెళ్ళిపోయారు కాళ్ళు కడుక్కు రావడానికి. భర్తను నిశ్శబ్దంగా అనుసరించింది జానకమ్మ.


వీరిద్దరి మనస్తత్వం అర్థంకాక చేయవలసిందేమిటాఅని ఆలోచించుకుంటూ అక్కడే చతికిలబడ్డాడు సారథి.

♦ ♦ ♦

రిక్షాదిగి ఎదుటి గుమ్మంలోని సీతమ్మగారి నేదో అడుగుతున్న శేఖరానికి తమ యింటివైపు చూపిస్తున్న సీతమ్మగార్నిచూసి అతను తమ యింటికోసం అడుగుతున్నాడని అర్థమయిన జానకమ్మ వీధిలోనికి వచ్చి అన్నగార్ని చూసింది. "అన్నయ్యా!" అన్న ఆమె గొంతులోని ఆర్ద్రతతో పాతికేళ్ళు వెనక్కు వెళ్ళిందామె మనస్సు. ఇన్నినాళ్ళ యెడబాటు దాటిన అపురూపమైన ప్రేమ ధ్వనించిందా స్వరంలో.

ఆ పిలుపువిని వెనుదిరిగిన శేఖరం కళ్ళు ఆనందంతో మెరిసేయి. "జానీ!" అంటూ దగ్గరగా వచ్చేడు. ఒక్క క్షణకాలం ఆ యిద్దరూ తాము న్నది వీధి అన్నమాటే మర్చిపోయారు. జానకి కంటినిండా నీరు నింపుకుంది. వెంటనే సంబాళించుకుని రిక్షావాడిని సామాను లోపల పెట్టమని, అన్నగారితో, "లోపలికి రా అన్నయ్యా! ముందు కాళ్ళు కడుక్కో. సావకాశంగా మాట్లాడుకుందాం. మీ బావ యింకా ఆఫీసు నుండి రాలేదు. సారథికూడా ఎవరో స్నేహితుడి దగ్గరకు వెళ్ళేడు. ఈ పాటికి వస్తూవుంటాడు" అని తువాలు తెచ్చి యిచ్చింది.

శేఖరం కాళ్ళు కడుక్కుని వచ్చేసరికి కాఫీ టిఫిన్ తెచ్చిపెట్టి అతని ప్రక్కనే కూర్చుంది. ఎన్నాళ్ళయిందో ఆ అన్నాచెల్లెళ్ళిద్దరూ అంత దగ్గరగా కూర్చుని. ఆనందంతో నిండిన వారి హృదయాలు కొంత సేపటివరకు మాటలే కరువైనట్లు




స్పందించ సాగేయి. శేఖరం చెల్లెలి తలమీద చెయ్యి వేసి నిమురుతూ ఉండిపోయాడు.

"తీసుకోరా అన్నయ్యా, కాఫీ చల్లగా అయిపోతోంది" అని తన చిన్ననాటి అలవాటు ప్రకారం కప్పు అతని నోటిదగ్గర పెట్టింది.

నవ్వుతూ శేఖరం, "ఇంకా చిన్ననాటి శేఖరాన్నే అనుకుంటున్నావా జానీ, యిటివ్వు నేనే తాగుతాను" అని ఆ కప్పు తీసుకున్నాడు.

"ఇంత ప్రేమ యిన్నాళ్లూ ఎక్కడ దాచి పెట్టేవు జానీ? అన్నయ్యను చూడకుండా ఎలా ఉండగలిగేవు?"

"ఏం చేస్తానురా అన్నయ్యా! సామాన్యమైన ఆడదాన్ని. మీ రిద్దరూ చిన్న పేకాట విషయంలో మాటపట్టింపులు పెట్టుకుని ముఖాలు దూరం చేసుకున్నారు. అంత చిన్న విషయానికింతకాలం బాంధవ్యాలు వదులుకున్నారంటే యెవరయినా నవ్వరూ?"

"నిజం జానీ. ఎప్పటి కప్పుడే ఈ పంతం విడవాలని, బావని క్షమాపణ అడగాలనుకుంటూనే మళ్ళీ అభిమానం అడ్డువచ్చి చల్లబడి పోయేవాడిని. పోనీ బావయినా మనస్సు మళ్ళించుకున్నాడు కాదు."

"ఎంతయినా అలుడుకదా. యెలా పట్టు విడుస్తారనుకున్నావు? నేనేమయినా చెప్పబోతే నువ్వు నోర్మూసుకో అనేవారు నీ పెళ్ళికి రాలేదనైనా నీకు బాధ కలిగిందా? ఇదే నాన్నఉంటే ఊరుకునేవారా?"

"ఏమిటో నిజంగా నాదే తప్పని యిప్పుడు తోస్తోంది. పోనీలే ఇన్నాళ్ళకిలాగైనా కలుసుకున్నాము. బావ కోపం పోయినట్టేనా?"

"నువ్వు స్వయంగా వచ్చేక యింకా కోపం యెవరి మీదోయి?" అంటూ మాట కలిపేరు శ్రీపతిగారు లోపలికొస్తూ.

"రా బావా! ఎన్నాళ్ళయింది నిన్ను చూసి? బాగున్నావా?"

"క్షేమం ఇంతకాలానికి కావల్సి వచ్చిందన్న మాట. అవునోయి ఎలాగైనా చెల్లెలుకంటె కూతురెక్కువ కాదూ?"

"ఎన్నాళ్ళయినా నీ మాటలు మారలేదు బావా? ఆఁ యింతకీ




మీకు కట్నకానుక లేం కావాలో చెప్పండి."

"అసలీ సంబంధం కుదర దన్నయ్యా. నువ్వు వేరే ప్రయత్నం చెయ్యడం మంచిది" నిర్లిప్తంగా చెప్పింది జానకి. శ్రీపతిగారు తల వొంచుకుని కూర్చున్నారు. వింతగా ఉంది శేఖరానికి.

"ఏమ్మా! నీకు కట్నం తగినట్లివ్వ లేనని భయపడ్తున్నావా?"

"అది కాదన్నయ్యా. కట్నాలు నీ పెళ్ళికి పుచ్చుకున్నాను కనక యిప్పుడు చాలవని బాధపడటానికి. కాని... అవన్నీ సావకాశంగా మాట్లాడుకుందాము. అడుగో సారథి కూడా వచ్చేడు. లేవండి భోజనాలు చేద్దురుగాని" కొడుకునిచూసి మాట తప్పించింది జానకి.

"ఇప్పుడేకదమ్మా కాఫీ ఇచ్చేవు? అప్పుడే భోజనం?"

"మీ బావ ఆఫీసునుండి రాగానే భోజనం చేస్తారు. కాఫీ ఆ టయిములో తీసుకుంటే భోజనం కుదరదని తీసుకోరు. లేవండి" అంటూ జవాబుకోసం చూడకుండా లోపలికి వెళ్ళిందామె.

లోకాభిరామాయణం మాట్లాడుతూ భోజనాలు కానిచ్చేరు.

అంతా తాంబూలాలు సేవించబోతున్నారు. తన యెదురుగుండా ఆ విషయం మాట్లాడ్డానికి తల్లి ఇష్టపడటంలేదని గ్రహించిన సారథి లేచి "మా స్నేహితుడు సినిమాకు

రమ్మన్నాడమ్మా — వెళ్ళివ స్తాను' అని అక్కడ నుండి తప్పుకున్నాడు.

అతను వెళ్ళేక జానకి లేచివెళ్ళి ఒక గ్రూపు ఫొటో తెచ్చి అన్నగారి ముందుం చింది. 'ఈ ఫొటోలో నువ్వెంత బాగున్నావో చూడరా అవయ్యా!'

'ఈఫొటో నీ దగ్గిరుందా? ఇది మనం అందరం చిన్న మామయ్య పెళ్ళిలో తీయిం చుకున్నది కదూ?'

'అవును. అదేకదూ మనం ఆఖరు సారిగా కలుసుకున్నాం? నువ్వూ మీ బావగారూ యెంత స్నేహంగా చేతులు పట్టుకుని కూర్చున్నారో చూడు. పాడు పేకాటవల్ల విడి పోయారు.'

'అందుకు తగినట్లు నేనప్పుడే ఫారిన్ వెళ్ళవలసి వచ్చింది. ఇదెవరు? నీ పక్కన నిలుచున్నది? పెద్దమామయ్యకూతురు లక్ష్మికదూ? లక్ష్మి. పాపం. పిచ్చిది. ప్రాణాల్ని బలిచేసుకుంది. నా కొక్క ఉత్తరం వ్రాస్తే బాగుండిపోను.'

'అదేరా బాబూ మీ మగవాళ్ళ కుండే జబ్బు. అవసరం తీరేదాకా ఒకలాగ, తరువాత యింకోలాగ ఉంటారు. ఆ పిల్ల పచ్చని బ్రతుకు పాడుచేసినవాడివి ఒక్కనాడయినా అదేమయిందని కనుక్కున్నావా? మీ క్షణికావేశాలకు ఫలితం యేమయింది? అది యెన్నడూ నోర విప్పి నీ పేరు చెప్పలేదు. ఎన్ని దెబ్బలయినా తింది. మా మయ్య నానామాటలూ అన్నాడు. వంశాని కళంకం తెచ్చావన్నాడు. నా కడుప చెడబుట్టావన్నాడు. అన్నిమాటలూ మౌనంగా భరించింది. ఆ మౌనం చూస్తే యే అఘాయిత్యమయినా చేస్తుందేమోనని భయపడింది అత్తయ్య. పిన్నివి బ్రతిమాలు ఉత్తరం వ్రాసింది. 'రమా! నువ్వు డాక్టరువి. దీనికేదయినా ఉపాయం చూపించి నా బిడ్డను రక్షించు!' అని. యేకళనుందో పిన్ని వెళ్ళి లక్ష్మిని తనతో తీసుకుని వచ్చేసింది.

'తనదగ్గర ఉన్నన్నాళ్ళు పిన్ని తన్నెంతో ప్రేమగా చూసేది. సాధ్యమయినంతవరకు అది ఉత్సాహంగా ఉండేటట్లు చూసేది. కాని నాశిపట్టదర్శమయింది. పాపం

ఒకావిడ బ్యాంకులో డబ్బు వేయ టానికి వచ్చింది. క్యాషియర్ ఆమె నింప వలసిన ఫారాలు తానే నింపి, 'ఇక్కడ సంతకం చెయ్యండమ్మా' అన్నాడు.

'అంతే—?'

క్యాషియర్ చిరునవ్వు నవ్వి, 'మీ వారికి ఉత్తరం వ్రాసి క్రిందను వ్రాస్తారే, అట్లా వ్రాయండి' అన్నాడు.

'మీ చరణదాసి — నారాయణమ్మ' అని వ్రాసింది ఆవిడ.

అమాయకురాలు పిన్ని మెప్పుకోసం పైకి ఉత్సాహంగా ఉన్నట్లు నటించినా లోపల యే మూలో దాని కడుపులో దుఃఖం పొంగేదని. నెలలు నిండేయి పండులాంటి కొడుకు పుట్టేడు... అన్నయ్యా! యేకథాటిగా చెప్పుకుపోతున్నాను నువ్వేమో ఊఁ అఁ లేకుండా కూర్చున్నావు... కాని యింతకాలంనుండి నీకెవరూ ఈ కథ చెప్పలేదూ?"

"లేదమ్మా జానీ, నేను దురదృష్టవంతుణ్ని. ఫారిన్‌నుండి వచ్చేసరికి నాకు ఆప్తులయిన నువ్వూ నాన్నగారు చెరో రకంగాను దూరం అయిపోయారు. ఇంకెవరు చెప్తారు? నీకు తెలుసుగా నేనందరికీ యెంత దూరంలో ఉంటానో నా ముభావంతో? ఒకసారి చిన్నమామయ్య మాత్రం లక్ష్మి చనిపోయిందన్నాడు. ఆ తరువాత ఈ రేవతితో వివాహం అయింది."

"దాని చావేగాని మిగిలినకథ బహుశ నాకు పిన్నికి అత్తయ్యకు తప్ప యెవరికీ తెలియదులే. దానికేదో జబ్బుచేసి పిన్నిదగ్గర మందుకి పంపేం అని చెప్పేరు...... అసలు కథకి వద్దాం. పుట్టైందన్న వార్త విని అత్తయ్య వచ్చిందిట. అప్పుడు పిన్ని, అత్తయ్య వాళ్ళలో వాళ్లాలోచించుకుని మనతోటమాలి రాముడ్ని పిలిచి 'ఒరేయి రాముడూ, నువ్వు నా చిన్నతనంనుండీ పనిచేస్తున్నావు. నీమీద నమ్మకంతో నీకో పని అప్పగిస్తున్నాను. ఇంకమీద నువ్వు మా దగ్గర నౌకరిలో ఉండక్కర్లేదు. నెలనెలా నీకు చాలినంత డబ్బు పంపుతాను. ఈ పిల్లవాడిని తీసుకుని వెళ్ళి ఇంకో ఊళ్ళో బ్రతుకు. వాడిని పెంచి పెద్దచేసేభారం నీదే. విద్యాబుద్ధులు చెప్పించు! అందిట.

లక్ష్మి యేడ్చిందిట. అప్పుడైనా నీ పేరు చెప్పలేదు. ఇంక రాముడు "గొప్పింటి పిల్లోడిని నేనెలా పెంచగలను" అని సంశయిస్తూవుండగా వాడికి నేను జ్ఞాపకం వచ్చేనుట. వెంటనే ఆ పదిహేనురోజుల గుడ్డుని తీసుకుని యిక్కడికి వచ్చాడు. మీ సేవ చేసుకుంటానమ్మా. బాబుని మీరు పెంచుకోండి అని చెప్పేడు. సరేనన్నాను. వాడు యిక్కడే కుటుంబంతో అవుటుహౌసులో ఉంటున్నాడు.

పిల్లాడిని పంపిన వారం తిరక్కుండా వాతంకమ్మి లక్ష్మి చచ్చిపోయింది. అది పోయాక ఎందుకో దాని పెట్టె తిరగవేస్తూవుండగా నీ ఫొటో దొరికిందిట. దాని వెనకవైపు 'బావా! ఎంతకష్టం అయినా సహించగలుగుతున్నాను గాని నీ పేరుమాత్రం పైకి చెప్పలేకపోతున్నాను. నన్ను మరిచిపోయావు కదూ? ఎప్పటికైనా నా బిడ్డకు తండ్రివి నువ్వే. ఒక్క ఉత్తరమైనా వ్రాసేవు కావు. నీ పేరు చెప్తేమాత్రం ఎవరు నమ్ముతారు? అభాగిని లక్ష్మి!" అని రాసి ఉంది.

బాబు నా దగ్గరే పెరుగుతున్నాడని తెలిసిన పిన్ని నాకా ఫొటో

వ్వయంగా తెచ్చియిచ్చింది. ఇది కథ. సారథి ముఖంలో లక్ష్మి పోలి కలు కొట్టొచ్చినట్లు కనిపించడం లేదూ?...... దాని వెంగే దాన్ని కుంగదీసింది. నువ్వొక్క ఉత్తరం రాసేవుంటే కథ ఎలా తిరిగేదో."

ఫొటో చూస్తూ ఆడదానిలా కన్నీరు విడుస్తున్న శేఖరం తలెత్తి ని కెలా చెప్పను జానకి. నేను ధైర్యం చెప్తూ వెంటనే ఉత్తరం రాసేను. కాని అది యెందుకంద కో కారణం తెలియదు. దానికి జవాబు రాకపోయేసరికి తనంత నిర్లక్ష్యంగా ఉంటే నేనుమాత్రం ఎందుకు రాయాలి? అని ఊరు కున్నాను. మనస్సుమాత్రం లక్ష్మి కోసం కలవరించేదంటే మీ వ్వు నమ్మగలవా? నీకు వ్రాద్దామను కున్నాను. కాని ఆ రోజు నేను రుసుగా మాట్లాడేవని తెంటనే న్ను తీసుకొచ్చిన కాన ఏమం వాడో అన్న అభిమానం అడ్డువచ్చి మానేశాను."


"హుం. నీ పంతమే అన్ని అనర్థా లకూ కారణమయింది. చిన్న మాట పట్టింపుతో పన్నూ మా బావనీ దూరం చేసుకున్నావు. ఎందుకు జవాబివ్వలేదోనని ఇంకొక్క ఉత్తరం రాయలేక లక్ష్మిని పోగొట్టు కున్నావు. ఇకనయినా ఆ పంతాలు కిచిపెద్దూ."

"ఇంకా పంతాలెందుకే జానీ, ఇప్పుడు నా కర్థమయింది. సారథిని చూడగానే నా కేదో చెప్పలేని అనుభూతి కలిగింది. వాడిలోని ఆకర్షణ అనుకున్నాను కాని అది నా స్వంత రక్తస్పందన అనుకోలేదు. ఇప్పటికి జరిగింది చాలు. వాడిని నాతో తీసి కుని వెళ్ళి నా లక్ష్మికి మారుగా చూసుకుంటాను."

"ఎంత వెఱ్ఱివాడివిరా అన్నయ్యా? పాపం ఇంకొక రెండు నెలలలో డాక్టరు డిగ్రీ తీసుకోబోతున్న వాడిని కష్టపడక్కరలేకుండా వచ్చాడని కొడుకని చెప్దామను కుంటున్నావా?" వేళాకోళంచేసి నవ్వబోయింది జానకి.

"వాడికయిన ఖర్చంతా యిచ్చు కుంటానులే" అభిమానంగా అన్నాడు.

"అదికాదన్నయ్యా. నువ్వు బాగా ఆలోచించడం లేదు. ఎప్పుడూ తొందరల మంచిలా ఉద్రేకపడిపో వడమే. వాడిని నువ్వు తీసుకుని వెళ్తే ఇన్నాళ్ళూ లేని కొడుకిప్పు డెలా వొచ్చాడని లోకులు గుస గుసలు మొదలుపెట్టరూ? మన పెద్దల తెలివితేటలతో గుట్టుగా ఉన్న ఈ సంగతి బయటికి రావడం అంత శ్రేయస్కరం కాదు. ముఖ్యంగా సారథికి తన జీవితరహస్యం తెలి యడం నా కిష్టంలేదు. అప్పుడు వాడికి నీ మీద ఎటువంటి గౌరవం ఉంటుందో, ఆలోచించావా? నేనూ మీ బావా వాడిని విడిచి ఉండ గలమా? నువ్వు కావలసినప్పుడల్లా వచ్చి చూసి పోతూ వుండు."




'మీ చెల్లెలన్నది కూడా చాల వరకు నిజమే బావా! వాడినిక్కడే ఉండనియ్యి.'

'సరే మీ మాట కాదనగల శక్తి నాలో లేదు' అని లేచి వీధి వరండాలో కొంచెం గాలి పీల్చుకుందామని వెళ్ళిన శేఖరానికి గేటుదగ్గిర యేదో నీడ వడివడిగా కదిలిపోవడం కనిపించింది. ఏదో అనుమానంతో గేటుదాకా వెళ్ళిచూస్తే వడిగా పోతున్న సారధి రెండు మూడిళ్ళ తరువాత కనిపించేడు. 'సారధీ, సారధీ' అంటూ వెనకనే వెళ్ళబోయాడు.

ఇదేమీ గమనించని జానకమ్మ లోపల్నుండే, 'వాడేవస్తాడన్నయ్యా! చలిగాలి వేస్తోంది లోపలికి రా! అంత గాభరా ఎందుకు?' అంది.

'వాడు మనమాటలు విన్నాడేమోనని భయంగా వుంది.'

'నీదివట్టి పిరికిమనస్సు బావా! విదేశాలు వెళ్ళినా మారలేదు నువ్వు.' నవ్వేడు శ్రీపతి.

అందరికీ పక్కలు వేసింది జానకి. కొడుక్కిష్టమని మధ్యాహ్నం చేసిన చేగోడీలు అతని పక్కదగ్గిర బల్ల మీద పళ్ళెం మూతవేసి పెట్టింది. పక్కనే మరచెంబుతో మంచినీళ్ళ గ్లాసు మూతవేసి పెట్టింది. రాత్రి పడుకునేముందు అటువంటి చిరుతిళ్ళు తినడమంటే సారధికెంతో యిష్టం.

సావడిలో అన్నగారికి మడత మంచం వేసింది. పడకగది చేరేసరికి గడియారం పన్నెండు కొడుతోంది. ఉలిక్కిపడిందామె. మాటలలో వేళ తెలియలేదు. మొదటాట సిని

మాకని వెళ్ళిన కొడుకింకా రాలేదు. అన్నయ్య ది చెప్పిం నిజమేమో. వాడు విన్నాదేమో. భర్త దగ్గరగా వెళ్ళిచూసింది. శూన్యంలోకిచూస్తూ పడుకున్నారాయన.

'నిద్ర రావడంలేదా? వాడింకా రాలేదండీ?'

'వస్తాడులే పడుకో' అని పక్కకి తిరిగి ముసుగు పెట్టుకున్నాడాయన.

ఆందోళిత మనస్సుతో మెల్లగా నడుస్తూ వెళ్ళి తన పక్కమీద వొరిగింది.

గడియారం టిక్కు టిక్కు శబ్దం తప్ప యింకేం వినిపించడంలేదు. ఒంటిగంటు, రెండుకూడా విన్నది. కాని సారథి రాలేదు. ఆమెకు నిద్ర రావడంలేదు. సావడిలోని మడత మంచం చేస్తున్న శబ్దం శేఖరం నిద్ర పోలేదని చెపుతోంది.

'ఏమండీ!' మెల్లగా భర్తను పిల్చింది.

'ఊఁ'

'వాడు రాలేదండీ.'

'నేనూ అదే అనుకుంటున్నాను. ఈ అర్ధరాత్రి యేంచేస్తాం! తెల్లవారి చూద్దాం.'

చేసేదిలేక మాట్లాడకుండా పడుకుందామె.

తెల్లవారింది. సారథి జాడలేదు. బావమరదు లిద్దరూ ఊరంతా పిచ్చివాళ్ళలా రోజంతా తిరిగారు. యాక్సిడెంట్లేమయినా జరిగేయేమోనని పేపర్లన్నీ తిరగేశారు. లాభం లేకపోయింది.

జానకమ్మ ఎన్నో రోజులనుండి జబ్బుతో తీసుకుంటున్న దానిలాగ అయిపోయింది ముఖమంతా పీక్కుపోయింది. దవడలు లోనికి పోయాయి కళ్ళు ఉబ్బిపోయాయి.

'శేఖరం నా జాతక ఫలమింతే. ఈ అనర్థాలన్నిటికీ కారకుడిని నేనే. నేనున్నంతవరకు నన్ను వెన్నంటుతున్న కారుమేఘాలు మిమ్మల్ని కూడా ఆక్రమించు కుంటున్నాయి' అనుకుంటూ వెళ్ళిపోయాడు. భార్యకు, కూతురికి విషయమంతా చెప్పలేదు కాని సారథి వెళ్ళిపోయాడనిమాత్రం చెప్పేసు. స్తంభించి పోయింది భారతి.

అన్నగారు ఎక్కడికో వెళ్ళిపోయాడన్న వార్త తెలియగానే కల్పవల్లి అత్తగారింటి నుండి వచ్చింది కాని తల్లి నూరడించడం ఆమె వశం కావడంలేదు జానకమ్మ ఒకపూట తిని ఒకపూట తినక గడుపుతోంది. సారథి వెళ్ళి పది రోజులయింది. జాడ తెలియలేదు.

పోస్టుమేను ఉత్తరం పడేసి వెళ్ళిపోయాడు కల్పవల్లి తీసి చూసింది. కవరు పై వ్రాత గుర్తుపట్టింది. 'అన్నయ్య వ్రాసేడమ్మా' అని చించింది. వెయ్యి యేనుగులబలం వచ్చింది జానకమ్మకు. 'యేమని వ్రాసేడు? నా తండ్రి క్షేమంగా ఉన్నాడుకదా? ఏది యిలాతే. నేనే చదువుకుంటాను' అంటూ మంచం దిగి లేచివచ్చింది.

ఈ లోగానే చదవటం మొదలు

పెట్టిన కల్పవల్లి, 'ఏమిటిది? సారథి మాఅన్నయ్య కాడూ?' అని ఆశ్చర్యం వెలిబుచ్చింది.

అదివిన్న జానకి నిర్జీవంగా చతికిలపడి పోయింది. 'వాడికి తెలిసి పోయిందన్నమాట. ఇంక దాపరికం ఎందుకు? ఉత్తరం సాంతం పైకి చదువుతల్లీ వింటాను.'

అమ్మా,

నువ్వు అమ్మవుకావు. అమృత మూర్తివి. ముందు నీకు చేతులెత్తి నమస్కరించనీ అమ్మా! ఆ రాత్రి తెలిసింది నాకు నువ్వు నా కన్న తల్లివి కాకపోయినా నన్నెంత ప్రేమతో పెంచేవో. సినిమా మొదలు పెట్టేశారని వెళ్ళబుద్ధిగాక తిరిగి వచ్చేశాను. అప్పటికి నా ఊహలెలా వున్నాయో చెప్పనా? మీరు పెళ్ళి సన్నాహాల గురించి మాట్లాడుతూ వుంటారు; మామయ్య తప్పక మిమ్మల్ని ఒప్పిస్తాడని, ఆ ఆనందంలో మీ మాటలు చాటుగా వినాలని అనిపించింది. బయట నిశ్శబ్దంగా నిల్చున్నాను.

నువ్వు ఫొటో చూపించి చెప్తున్న ప్రతిమాట నా నెత్తిమీద పిడుగు దెబ్బల్లా తగిలేయి. మొదట మామయ్య చేసిన అకృత్యానికెంతో అసహ్యం కలిగింది. కాని క్రమంగా ఆ పాప ఫలాన్ని నేనేఅని, నా కన్న తల్లి నిర్దాక్షిణ్యంగా బలి అయిందని వింటూవున్న నా మనోభావాల్ని వర్ణించలేకుండా ఉన్నాను. మామయ్యను, కాదు నా తండ్రిని, ఆ క్షణంలో ఏం చేసినా పాపం లేదన్నంత కోపం వచ్చింది.

లోనికి రావాలని అడుగు ముందుకు వేసిన నాకు చల్లని నీ ముఖం యెదురయింది. చల్లబడి పోయినాను. అప్పు డనిపించింది. నేనుమాత్రం అంతకన్నా ఘనకార్యం యేం చేశాను? తెలిసినా తెలియక పోయినా స్వంత చెల్లెలినే వేరు దృష్టితో చూశాను. ఇకముందామెకి ముఖం ఎలా చూపించగలను? అందుకే వెళ్ళిపోతున్నాను.

నాకు తెలుసు నువ్వు, నాన్న గారు, చెల్లాయి మీరంతా నాకోసం బాధపడ్తారని. కాని మీమధ్య వెనకటిలా నిశ్చింతగా తిరగలేనమ్మా.

నేను చచ్చిపోను. నీకోసం చచ్చిపోలేను. అందుకే దూరంగా ఒక స్నేహితుడితో ఉంటున్నాను. మిమ్మల్నెప్పుడైనా చూడాలనిపించినప్పుడు తప్పక తిరిగివస్తానమ్మా. అంతవరకు నాకోసం వెతికే ప్రయత్నాలు చెయ్యకండి. నన్ను మరిచిపొండి. నీకు నాన్నగారికి నమస్కారములు. చెల్లాయికి ఆశీస్సులు.

ఇట్లు,

నీ ప్రేమను అనుభవించలేని

నీ

సారథి.

ఉత్తరంవిని నిర్లిప్తంగా 'హుఁ. ఇన్నాళ్ళు నీ జన్మ రహస్యం చెప్పకుండా పెంచినందుకు మంచి శిక్ష వేశావురా నాయనా?' అంది జానకి.

□□□